

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నేటితో ముగియనున్న గురుకులాల ప్రవేశాల గడువు

**మున్సిపాలిటీ, జనవరి22 ప్రభాతవార్త:**
గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ తేదీ 23-01-2024 రోజుకు అంటే నేటికి పొడగించడం జరిగిందని మెదక్ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ పి. వరలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. కాబట్టి అర్హత కలిగినటువంటి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, గురుకులాల్లో చక్కటి విద్య, సంస్కారం, నిరంతర పర్యవేక్షణ, పరిశీలన, చక్కటి వసతి సౌకర్యాలు, చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణం మొదలగునవి అన్ని ఉంటాయని తెలియజేశారు. ప్రవేశ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**కొండపాక, జనవరి 22, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టిఎస్‌యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి టి. యాదగిరి, సంయుక్త కార్యదర్శి వెంకట్ కిరణ్ అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో టిఎస్‌యూటీఎఫ్ కుకునూరుపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో టిఎస్‌యూటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను అవిష్కరించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల నియమకం వల్ల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందని, అన్ని పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివుడు, ప్రధాన కార్యదర్శి రాజనర్సింహులు, జిల్లా నాయకులు, చేర్యాల రాంచంద్రం, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజావాణి ఒక గొప్ప కార్యక్రమం అని సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకొని పరిష్కరించుకొవడానికి చక్కని వేదిక అని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించిన అనంతరం అమె మాట్లాడారు. ప్రజావాణికి సమస్యలతో ఎంతో నమ్మకంతో వస్తారని ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా పని చేయాలని అధికారులను అదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. ప్రజావాణి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో డిఅర్వో నాగ రాజమ్మ, డిఅర్‌డిఎ పిడి జయదేవ్ అర్యా, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**మెదక్ జిల్లాలో...**

**మెదక్ అర్బన్, జనవరి22 ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి 31 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేటి ఫిర్యాదులలో ఎక్కువ ఫిర్యాదులు భూములకు సంబంధించి, ఉద్యోగం, పెన్షన్ తదితర ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయన్నారు. వాటిని త్వరిగతిన పరిష్కరించాలన్నారు. ధరణికి సంబంధించిన సమస్యలపై సాంబయ్య శివ్వంపేట, పోచవ్వ రామాయంపేట, జానయ్య చేగుంట, ప్రభాకర్ నార్సింగి, లక్ష్మి పాపన్నపేట వారు భూ సమస్యల పరిష్కారం కోసం, కళ్యాణ లక్ష్మి కోసం శోభ హవేళిఘనపూర్, పెన్షన్ కోసం బాల్‌రాజ్ మెదక్ వారు ఫిర్యాదులు అందించారు. మొత్తం 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో పద్మశ్రీ, డీపీవో సాయిబాబా, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీఎఫ్‌వో రవిప్రసాద్, డీఏవో గోవింద్, డీఈవో రాధాకిషన్, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, డీఐఈవో సత్యనారాయణ, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావాణిలో కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

# శ్రీరామ నామ స్మరణలతో మార్మోగిన ఆలయాలు



రామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ బీబీ పాటిల్



నంగునూర్ మండలం పాలమాకులలో సీతారామచంద్రమూర్తి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



ప్రజ్ఞాపూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట మండలంలో..**

**పెద్దశంకరంపేట, జనవవరి22 ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం పురస్కరించుకొని పెద్దశంకరంపేటలో రామాలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సోమవారం పట్టణంలోని రామాలయంలో నిర్వహించిన ఉత్సవాల్లో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులతో పాటు ఎంపీ బీబీ పాటిల్ కూర్చొని రామాలయంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌పై అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి గ్రామంలో శ్రీరాముని ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుపుకుంటున్నారన్నారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఉదయం అధిక సంఖ్యలో యువత, పెద్దలు పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్‌ఈడీ భారీ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్థులు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. రామాలయం ఆవరణ మొత్తం రామ నామస్మరణతో మారుమ్రోగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు గుజరి కనకరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచి సత్యనారాయణ, ఎంపీపీ ఉపాధ్యక్షులు లక్ష్మి రమేష్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, బాధ్యులు కందుకూరి రవీందర్, అన్నారం సత్యనారాయణ, దాదిగారి గంగాధర్, రాగం శ్రీనివాస్, సీతారామారావు, సతీష్‌గౌడ్, రవి వర్మ, సర్వేశ్వర్, కృష్ణ మూర్తితో పాటు అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**సిద్దిపేట జిల్లాలో..**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి, వీరాంజనేయస్వామి అలయాలు భక్తులతో కిటకిటలాడియి. అలయాలను అందంగా అలంకరించి శ్రీ సీతారాములు, లక్ష్మణ సహిత హనుమాన్ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గీతభవన్, రావిచెట్టు హనుమాన్, పాత వెంటేశ్వర దేవాయం, రామాలమం, సుభాష్‌రోడ్డు, పంచముఖ హనుమాన్, షిర్డిసాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయాలు, హనుమాన్ దేవాలయాల వద్ద భార తెరను ఏర్పాటు చేసి అయోధ్యలో జరుగుతున్న ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించేలా విధంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మహిళలు ఇండ్ల ముందు ముగ్గులు వేసి సాయంత్రం వేళా ఐదు దీపాలను వెలిగించారు. ఇండ్లపై కాషాయపు జెండాలను ఎగరవేశారు. పలు గ్రామాల్లో శ్రీరాముని శోభాయాత్రలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి, లక్ష్మణ సహిత హనుమాన్ స్వాములకు అభిషేకాలు,పూజా, నైవేద్యం, హారతి, హోమం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. రామాలయాలు, అంజనేయస్వామి అలయాలు శ్రీరామ నామ స్మరణతో మార్మోగాయి. అలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

**బెజ్జంకిలో :** సోమవారం అయోధ్యలో బాలారాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండల వ్యాప్తంగా రామాలయాలు, అంజనేయస్వామి అలయాలు శ్రీరామ నామ స్మరణతో హోరెత్తాయి. జై శ్రీరామ్ రాజారాం అంటూ రామ భక్తులు భారీ ఎత్తున గ్రామ గ్రామాన ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అలయాల్లో అర్చకులు రాముడికి విగ్రహాలకు అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. మండల కేం ద్రంలోని అంజనేయస్వామి భక్తభజన మండలి అధ్వర్యంలో శ్రీరాముఎడి విగ్రహాలతో ర్యాలీ నిర్వహించి స్థానిక లక్ష్మీనరసింహస్వామి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రతి గ్రామంలో అలయాల్లో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాలు చేపట్టారు.

**కోహేడలో :** అయోధ్యలో నూతనంగా నిరి ్మంచిన రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలో శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి, లక్ష్మణ, అంజనేయస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించడానికి లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రామాంజనేయ భక్త బృందంతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నంగునూర్‌లో :** అయోధ్య రామమందిరంలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని పాలమాకుల, అక్కనపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో గ్రామస్తులతో పాటు యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం పాలమాకుల గ్రామంలో హనుమాన్ దేవాలయం అవరణలో శ్రీరాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐదు శతాబ్ధాల కల సహకారమైన వేళ గ్రామాలలో కాషాయ పు జెండాలను పట్టుకొని జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో పల్లకి ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించారు. నంగునూర్‌లోని తోకల కొం డపై భారీ ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో భక్తులు అయోధ్యలో జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా అయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**గజ్వేల్ మండలంలో....**

**గజ్వేల్, జనవరి 22 (ప్రభాతవార్త):** అయోధ్య రామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టణంలో ఆలయాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, మురళీ కృష్ణాలయం, శ్రీ సీతారామ ఉమామహేశ్వరాలయంతో పాటు పలు ఆలయాల్లో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అంతేకాకుండా ప్రజ్ఞాపూర్‌లోని పలు వీధుల్లో బాలరాముని చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. డోలోత్సవం, అభిషేకం, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రజ్ఞాపూర్‌లో ఉన్న ఆలయాలన్నీ రంగులు వేయించి అలంకరణ చేశారు. బాలరాముని శోభాయాత్రలో మహిళలు కోలాటం ఆడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పురోహితుడు బెజుగామ విఠల్‌శర్మ, బండారు ఫణీంధర్‌రావు, హనుమాన్ భక్త బృందం కుర్రె మహేందర్‌రెడ్డి, వడ్డేపల్లి ప్రసాద్, గంగిశెట్టి భాస్కర్, టెంట్‌హౌజ్ నర్సింలు, డాక్టర్ మెరుగు శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్, బెదరమైన మల్లేశం, కుర్రె సాయిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, అర్థం మహేష్, మల్లేశం, వెంకట్, కుమార్, రాజు, సూర ఆంజనేయులు, బచ్చు శ్రీనివాస్, సాయి, పెద్ది భాస్కర్, రాంబాబు, రమేష్, డాక్టర్ కుమార్, మంగలిపల్లి సత్యనారాయణ, కుమ్మరి రమేష్, నర్సింలు, సంతోష్, భవానందం, గోపిశెట్టి అశోక్, పొద్దుటూరి భాస్కర్, పర్శరాములు, సాయిబాబా, నవీన్, జానీ, కనకయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ భక్తబృందం, రామాలయ భక్తబృందం అందరు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంగరంగ వైభవంగా పెద్దపట్నం, అగ్నిగుండాలు



అగ్ని గుండం దాటుతున్న భక్తులు



భక్తులతో కిటకిటలాడుతున్న అలయం

**కొమురవెల్లి, జనవరి 22, ప్రభాతవార్త:**
కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం పెద్దపట్నం, అగ్నిగుండాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హైదారాబాద్ యాదవ సంఘం అధ్వర్యంలో మల్లికార్జున స్వామి అలయవర్గాల సహకారంతో కార్యక్రమాలను నిర్వహించారు. అగ్నిగుండాల ప్రవేశ కార్యక్రమం భక్తిశ్రద్దలతో ఉత్కంఠభరితంగా సాగింది. పెద్ద పట్నం చూసిన భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. పంచవర్ణాలతో పెద్దపట్నం తయారు చేసిన అనంతరం పంచ పల్లవాలు(ఐదు రకాల మామిడి, జువ్వి, రాగి, మేడి, మర్రి)ల కట్టెలను వరుసుగా పేర్చి అగ్నిగుండం తయారు చేశారు. అలయ అర్చకులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అలయం నుంచి పెద్దపట్నం, అగ్నిగుండంకు తీసుకవచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపట్నం, అగ్నిగుండాలను అలయ అర్చకులు దాటిన వెంటనే భక్తులు పట్నం, అగ్నిగుండాలను దాటారు. భక్తులు స్వామి వారి అలయంలోకి వెళ్లి మల్లికార్జున స్వామి, బలిజ మేడలమ , గొల్ల కేతమ్మలను దర్శించుకున్నారు. అలయ సం ప్రదాయ ప్రకారం శివసత్తులకు, ఘనాచార్యులకు అలయ ఈవో బాలాజీ, అలయ పునరుద్దరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు కండువా, జాకెట్ ముక్కలతో పాటు స్వామి వారి బండారిని అందజేశారు. కార్యక్రమంలో అలయ అధికారులు, అర్చకులు, ఒగ్గు పూజారులు, భక్తులు, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా సాయుధ దళాల వార్షిక పునశ్చరణ శిక్షణ కార్యక్రమం

### -విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలి : జిల్లా ఎస్పీ బాలస్వామి



మాట్లాడుతున్న ఎస్పీ బాలస్వామి...



వార్షిక పునశ్చరణ కార్యక్రమంలో సాయుధ దళ సిబ్బంది

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి22 ప్రభాతవార్త:**
సోమవారం జిల్లా ఎస్పీ బాలస్వామి ఆదేశానుసారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం పరేడ్ గ్రౌండ్‌లో మెదక్ జిల్లా సాయుధ దళాల వార్షిక పునశ్చరణ శిక్షణలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో ఏఆర్ డీఎస్పీ రంగనాయక్, అడ్మిన్ ఆర్ఐ అచ్యుతరావు శిక్షణలో సాయుధ దళ సిబ్బంది, అధికారులకు సాయుధ దళాల వార్షిక పునశ్చరణ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా సిబ్బందికి ప్రతి రోజు ఉదయం ఫిజికల్ ట్రైనింగ్, పరేడ్, మాబ్ ఆపరేషన్, ఆయుధాల శిక్షణ, నాకబంధి, వీఐపీ, వీవీఐపీ, సెక్యూరిటీ, ఇతర అంశాలపై శిక్షణ క్లాసులు ఆర్ఐలు, అడ్మిన్ ఆర్ఐ అచ్యుతరావు, ఎంటీఆర్ఐ నాగేశ్వర్‌రావు, ఆర్ఎస్ఐలు నరేష్, భవానీ కుమార్, మహిపాల్, సుభాష్, యశ్వంత్ రావు శిక్షణ ఇవ్వడం జరుగుంది. జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ ఏఆర్ అధికారులు, సిబ్బంది పనితీరు శ్లాఘనీయమన్నారు. ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ పోలీసులతో యుక్తంగా లా అండ్ ఆర్డర్ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఆర్ సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు, వారిని కొత్త సవాళ్లను స్వీకరిచేందుకు సమాయత్తం చేసేందుకు ఆన్యువల్ మొబిలైజేషన్‌లో భాగంగా ఏఆర్ సిబ్బందికి వారు రోజువారి నిర్వహించే విధుల పట్ల తదితర అంశాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండి శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని తద్వారా ప్రవర్తనలో మార్పు చెందాలని శిక్షణ ద్వారా మన జీవన విధానం మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. శిక్షణ ద్వారా సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్పింపబడుతుందన్నారు. దీంతో పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుందన్నారు. సమీపం నుంచి ప్రత్యర్థిని ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడటం, స్కిల్ డెవలప్‌మెంట్ తదితర అంశాల గురించి సిబ్బంది ఇలాంటి శిక్షణ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. అలాగే పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ శారీరక ధారుఢ్యం సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, సమయం దొరికినప్పుడు ఆరోగ్యంపై దృష్టి పెట్టి ప్రతి రోజు వ్యాయామం చేసుకోవాలని, పోలీసులు ఆరోగ్యపరంగా ధృడంగా ఉన్నప్పుడు బాగా పనిచేయగలుగుతారని తెలిపారు. అనంతరం పోలీస్ దర్బార్ నిర్వహించి పోలీస్ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యలు విన్న ఎస్పీ వెంట నే సంబంధిత సిబ్బందికి తెలిపి సమస్యలు పరి ష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### -మంత్రి దామోదర్ రాజనర్సింహా



ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసులకు సూచనలు చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 22, ప్రభాతవార్త:**
గుడుంబా, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సూచించారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని క్యాంపు కార్యాలయలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు పలు సూచనలు చేశారు. మత్తు పదార్థాలను పూర్తిగా నిషేదించాలని సూచించారు. గుడుంబా తయారీ, విక్రయాలు, గంజాయి రవాణా, అమ్మకాలపై గట్టి నిఘా ఉంచాలని, అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు. సమీక్షలో ప్రొహిబిషన్ ఆండ్ ఎక్సైజ్ శాఖ ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ హరికిషన్, సహాయ కమిషనర్ రఘురాంలు ఉన్నారు.

### ఓటరు చైతన్య రథాన్ని ప్రారంభించిన కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 22, ప్రభాతవార్త:** ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు సోమవారం ఓటరు చైతన్య రథాన్ని కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గాలలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ తిరిగాడుతుందన్నారు. 22న సంగారెడ్డి నియోజకవర్గం నుంచి అందోల్‌కు, నారాయణఖేడ్, 23న మధ్యాహ్నం నారాయణఖేడ్ నుంచి జహీరాబాద్‌కు, 24న ఉదయం జహీరాబాద్ నుంచి పటాన్‌చెరుకు, 25న సంగారెడ్డిలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటుందన్నారు. ప్రచార రథంతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆయా నియోజకవర్గాల్లో ఓటరు నమోదు, ఓటు హక్కుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.



ఓటరు చైతన్య రథాన్ని జండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



ప్రజా వాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 22, ప్రభాతవార్త:**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. సోమవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆవరణలోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అందచేసిన ధరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ ప్రజా వాణిలో వచ్చిన ధరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రజా వాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు విధిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో 34 ధరఖాస్తులు రాగా 15 రెవిన్యూ శాఖ, 19 పలు శాఖలకు సంబంధించిన ధరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా వాణిలో జిల్లాకు సంబంధించి వచ్చిన ధరఖాస్తులకు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాద్యత :ఎంవిఐ జనార్ధన్‌రెడ్డి



రోడ్డుభద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ జనార్ధన్‌రెడ్డి

**హుస్నాబాద్, జనవరి22, ప్రభాతవార్త :** రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి బాద్యత అని హుస్నాబాద్ మోటర్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ జనార్ధన్‌రెడ్డి అన్నారు.సోమవారం హుస్నాబాద్‌లోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులరు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రహదారి భద్రతను విధిగా పాటించాలని పిల్లలు వారి తల్లితండ్రులకు జాగ్రత్తగా వాహనాలు జాగ్రత్తగా నడపాలని సూచించాలన్నారు. జాతీయరోడ్డుభద్రతా వారోత్సవాల సందర్భంగా అందరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ వారితో ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. రహదారిపై జరుగుతున్న ప్రమాదాలను వారికి వివరిస్తూ వాటిని అరికట్టాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.ప్రమాదాలు జరిగితే వారిపై ఆధారపడిన వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.ఈ భద్రతా కార్యక్రమాలు ఈనెల 15నుండి ఫిబ్రవరి 14వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ద్విచక్రవాహనం ప్రయాణీకులు విధిగా హెల్మెట్ ధరించాలని అలాగే ఇతర వాహనాలవారు సీటు బెల్టును దరించి వాహనం నడపాలని చెప్పారు.ప్రతీ వాహన దారుడు ప్రమాదాలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎట్టి పరిస్థితిలో మధ్యం తాగి వాహనాలు నడపవద్దని,ద్విచక్ర వాహన దారులు త్రిబుల్‌రైడ్ చేయకూడదన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పి అశోక్‌కుమార్,టెక్నికల్ ఇంజనీర్ సపోర్ట్ ఇంజనీర్ చేతన్‌తో పాటు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## తంజిముల్ మసాజిద్ నూతన కార్యవర్గం ఎన్నిక



తంజిముల్ మసాజిద్ నూతన కార్యవర్గ దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మదీనా ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో తంజిముల్ మసాజిద్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సిద్దిపేట తంజిముల్ మసాజిద్ అధ్యక్షులుగా జియావుద్దీన్ అసిఫ్, ఉపాధ్యక్షులుగా షేక్ ఉబేద్, గౌరవాధ్యక్షులుగా అలీం సర్వర్, గౌరవా ఉపాధ్యక్షులుగా గౌస్ మైనొద్దీన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తంజీం సొసైటీ అధ్యక్షులు జుబేర్ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఇబ్రహీం సలీం, విశ్రాంత న్యాయమూర్తి ఉబేదలి తదితరులు పాల్గొన్నారు. తంజీమ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపారు.

## ప్రత్యేక శిబిరాలకు స్పందన బాగుంది

### -జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 22, ప్రభాతవార్త:** ఈ నెల 20, 21వ తారీఖులలో జిల్లా వ్యాప్తంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలకు మంచి స్పందన వచ్చిందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 1594 పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలలో ఫారం 6తో 4509 మంది, ఫారం 7తో 924 మంది, ఫారం 8 తో 1653 మంది ధరఖాస్తులు చేసుకున్నారని కలెక్టర్ వివరించారు.

## నేడు హుస్నాబాద్‌లో విద్యుత్‌సరఫరాలో అంతరాయం..

### న-ఏడిఈ దుర్గాశ్రీనివాస్

**హుస్నాబాద్, జనవరి22, ప్రభాతవార్త** హుస్నాబాద్ పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 132/33కెవితో పాటు పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని 33కెవి వాటర్‌గ్రిడ్ ఐసోలేటర్ మార్పిడి కోసం మరమ్మత్తుల కారణంగా నేడు (మంగళవారం) మున్సిపాలిటితో పాటు హుస్నాబాద్ మండలం, అక్కన్నపేట మండలాల పరిధిలో ఈ రోజు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో మరమ్మత్తుల కారణంగా అంతరాయం ఉంటుందని ఈ ప్రాంతాలకు చెందిన వినియోగదారులు సహకరించాలని హుస్నాబాద్ డివిజన్ ఏడిఈ దుర్గాశ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## కవి ముక్కెర సంపత్‌కు సత్కారం



సంపత్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, జనవరి22, ప్రభాతవార్త** కవి సాయంత్రం గ్రూపు వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని నాచారం ప్రతిభ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో సామాజిక మాధ్యమాల్లో సుమారు 1200ల మందితో సాహిత గ్రూప్ నిర్వహిస్తూ అనేక ప్రక్రియల ద్వార నూతన రచయితలకు తన ప్రోత్సాహం అందిస్తున్న అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సంపత్‌ను ప్రజాకవి జయరాజు, సినిగేయ రచయిత శ్యాం ప్రసాద్‌లాల్, ఎడిటర్ దేవదాసు, కాళిదాసులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ పాఠశాల యాజమాన్యం అశోక్‌యాదవ్, రాములు, మల్లేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి22 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఈ నెల 21వ తేదీన జరిగిన పురుషుల ఇంటర్ కాలేజి టౌర్నమెంట్‌లో కళాశాలకు చెందిన కేతావత్ సంజు, బానోత్ ముఖేష్‌లు 10కే లో విజయం సాధించారు. అంతేకాకుండా ఎస్ఆర్‌టీయూ యూనివర్సిటీ నాందేడ్‌లో జరగబోయే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ రేస్‌లో పాల్గొనటానికి అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. హుస్సేన్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ పి. వెంకటేశ్వర్లు, అకడమిక్ కోఆర్డినేటర్ డా.ఎ. సుధాకర్, సురేంద్రరావులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

### ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎంవిఐ కవిత



రోడ్డు భద్రత వారోత్సవాలో మాట్లాడుతున్న ఎంవిఐ కవిత

**సిద్దిపేట అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త :** రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంవిఐ కవిత అన్నారు. రవాణాశాఖ చేపట్టిన రోడ్డు భద్రత వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం వాహనాదారులకు అవగాహన సదస్సు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రతి క్షణం ప్రతి నిమిషం ప్రతి రోజూ అవసరమని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ చైతన్యపర్చేందుకు రవాణాశాఖ అధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రహదారులపై ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరూ సీటు బెల్టు, హెల్మెట్ విధిగా ధరించాలన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడడం మూలంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు నిబంధనలు పాటించకుంటే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రవీందర్, విజయలక్ష్మీ, విక్టోరియా, హోంగార్డ్సు రామేశ్వర్, వెంకట్, నరేష్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న



శ్రీరాముని అక్షింతలతో భక్తులను ఆశీర్వదిస్తున్న వైద్య శ్రీనివాస్ పంతులు



ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



వర్గల్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం



కొడకండ్లలో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం



కుకునూరుపల్లిలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం



ఊరేగింపులో పాల్గొన్న సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



శ్రీరాముని చిత్రపటానికి శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

# శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట శుభదాయకం

### హుస్నాబాద్‌లో...

**హుస్నాబాద్, జనవరి22, ప్రభాతవార్త :** అయోధ్యలో శ్రీరాములవారి ప్రాణ ప్రతిష్ట దేశ ప్రజలందరికి శుభదాయకమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం రోజున రాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని హుస్నాబాద్‌లోని శ్రీ రామాలయం, హనుమాన్ దేవాలయం, కాశీ మరకత దేవాలయాలలో పూజలు నిర్వహించడంతో పాటు అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవిందర్, చిత్తారి పద్మ రవిందర్, వాల సుప్రజ నవీన్‌రావు, వల్లపు రాజు, పున్న లావణ్య సది, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

### బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో....

హుస్నాబాద్‌లోని మార్కండేయ ఆలయం, రామాలయం, మరకత లింగేశ్వరాలయం, పొట్లపల్లిలోని రామాలయంలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్కిరెడ్డి తిరుమల, బానాల జయలక్ష్మి, స్వరూప, భీమేశ్వర్, వేణుగోపాల్‌రావు, కర్ణకంటి నరేష్, ప్రభాకర్‌రెడ్డి, రాంప్రసాద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### నవ భారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో...

పట్టణంలోని నవ భారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని పాఠశాల కరస్పాండెంట్ గంగవేణి రవి, డైరెక్టర్ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపక బృధం ఆకులలో రాముని రామమందిరాన్ని తయారు చేశారు. విద్యార్థులు శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయుల వేషదారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృధం పాల్గొన్నారు.

### సర్ సివి రామన్ పాఠశాలలో...

హుస్నాబాద్‌లోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను రాముని యొక్క గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కర సేవకు వెల్లిన అశోక్‌కు సత్కారం....

అయోధ్యలో శ్రీరామ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఆ వార్డు సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో హుస్నాబాద్ నుండి కరసేవకు వెల్లిన కొత్తపల్లి అశోక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వీరసోమయ్య, సాంబమూర్తి, జయప్రకాష్‌రెడ్డి, కౌన్సిల్ దొడ్డి శ్రీనివాస్, శ్రీనివాస్, కిరణ్, రాజశేఖర్‌తో పాల్గొన్నారు.

### మెదక్‌లో..

**మెదక్ అర్బన్, జనవరి22 ప్రభాతవార్త:** అయోధ్యలో సోమవారం జరిగిన బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం.. భారత దేశ ప్రధాని చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలను కన్నుల పండుగగా 11వ వార్డులోని మరకత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ఎల్ఈడీ టీవీలో భారీ సంఖ్యలో హాజరైన భక్తులు వీక్షించి తరించారు. శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు.. హారతితో పాటు సాక్షాత్తు శ్రీరామున్ని చూసి భక్తులు తరలించారు. ఉదయం నుండి వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు వైద్య శ్రీనివాస్, మాణిక్యం పంతులు ఆధ్వర్యంలో జరిగాయి. బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం శ్రీరాముని అక్షింతలతో భక్తులను వైద్య శ్రీనివాస్ పంతులు ఆశీర్వదించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మాలె ప్రసాద్, చింతల వినోద్, వడ్ల జనార్ధన్, తీగెల బాలాగౌడ్, గూడూరి శంకర్‌గౌడ్, రాజిరెడ్డి, కృష్ణాగౌడ్, రాజేశ్వర్, రమేష్, ప్రసాద్, శంకర్, సత్యనారాయణ, వెంకటేశం, సురేష్, చిలుక రాజు, సత్యనారాయణరెడ్డిలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మెదక్ పట్టణంలో

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మెదక్ పట్టణంలోని రామాలయం, ముత్యాలమ్మ, రేణుక ఎల్లమ్మ, పంచముఖి తదితర ఆలయాల్లో జరిగిన భక్తి కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ప్రాచీన రామాలయంలో మదనానంద స్వామి వారి చేతుల మీదుగా శ్రీరామునికి అభిషేకాలు, ప్రత్యే పూజలు, చాలీసా పరాయణము, శ్రీరామ నామ జపము గౌరవ బ్రాహ్మణుల వేద మంత్రచ్ఛోరణతో 24వ వార్డు గల్లీ కౌన్సిలర్లు మేఘమాల రామ్‌చరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

### అమీన్‌పూర్ మండలంలో...

**అమీన్‌పూర్, జనవరి22 ప్రభాతవార్త:** ఐదు దశాబ్దాల హిందువుల ఆకాంక్షైన రామ జన్మభూమి అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో అమీన్‌పూర్ మండలంలోని గ్రామాల్లో, మున్సిపాలిటీలో వాడవాడనా జై శ్రీరామ్ అంటూ వృద్ధులు, చిన్నారులు, యువత, మహిళలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఆలయాలను పూలతో సుందరంగా అలంకరించడం జరిగింది. రామ నామ స్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఆలయాల్లో విశేష కార్యక్రమాలు నిర్వహించి పండుగలా జరుపుకున్నారు. అయోధ్యలోని అపురూప ఘట్టాన్ని భక్తులు తిలకించేందుకు ప్రత్యేకించి ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింది. వేదమంత్రాల మధ్య మంగళ వాయిద్యాల మధ్య రాముల వారికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

### మనోహరాబాద్ మండలంలో..

సోమవారం మనోహరాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో వెలసిన రామాలయాలు, హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పలు ఆలయాల్లో రామ భక్తులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయాల్లో దీపాలను వెలిగించి రామ నామ సంకీర్తనలు చేశారు. గ్రామాలలో ఆయా దేవాలయాల నుండి గ్రామ వీధుల గుండా సీతా రామ లక్ష్మణ విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కాళ్లకల్ సర్పంచి నత్తి మల్లేష్, మనోహరాబాద్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేంద్రచారి, గురుస్వామి, జక్కు ప్రభాకర్‌గౌడ్, గోపాల్, కృష్ణ, రామభక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి....

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్దచెరువు హనుమాన్ దేవాలయం, వాణినగర్ శ్రీ సీతారామస్వామి దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. వైస్ చైర్మన్ నరసింహగౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు. అనంతరం జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్. బీరంగూడలోని హనుమాన్ ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ ఎడ్ల రమేష్, అదెలి రవీందంలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### వర్గల్ మండలంలో..

**వర్గల్, జనవరి 22 (ప్రభాతవార్త):** అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం వర్గల్ మండల కేంద్రంలో భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని పురవీధుల గుండా భక్తులు శ్రీరామ నామాన్ని జపిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద శ్రీ సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా గ్రామ పెద్దలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా అయోధ్యలో జరిగిన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు వీక్షించడానికి వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### కొడకండ్ల హనుమాన్ దేవాలయంలో

**గజ్వేల్ టౌన్, జనవరి 22 (ప్రభాతవార్త):** అయోధ్య రామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్లలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, చందన సమర్పణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు. అంతకు ముందు గ్రామంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కొండపాక మండలంలో...

**కొండపాక, జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం కొండపాక రామాలయంలో, కుకునూరుపల్లి రామలయంతో పాటు దుద్దెడ, మర్పడ్గ, లకుడారం, కోనాయిపల్లి, మంగోల్, బొబ్బాయిపల్లి, మెదినిపూర్, సిర్సనగండ్ల, బందారం తదితర గ్రామాల్లో హనుమన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని అలయాల్లో అభిషేకాలు, భజన కార్యక్రమాలు, మహిళలు మంగళ హారతులతో ప్రత్యేక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో శోభ యాత్రలు నిర్వహించారు. మహిళలు రాత్రి ప్రతి ఇంటి ముందు మట్టి ప్రమిదాలల్లో దీపాలు వెలిగించారు.

### శివ్వంపేట మండలంలో...

**శివ్వంపేట, జనవరి22 ప్రభాతవార్త:** దేశమంతా ఎదురుచూస్తున్న శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆయోధ్యలో జరిగిన ప్రత్యేక పూజల్లో భాగంగా శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలందరూ ఊరేగింపులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. బాల రాముని విగ్రహాన్ని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ జై శ్రీరామ్ అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అయోధ్యలో ప్రతిష్టించిన బాలరామునికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అయోధ్యలో రాముని ప్రతిష్ట సందర్భంగా శివ్వంపేటలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో మహిళలందరూ మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక దినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్‌గుప్త తదితరులు స్థానికులందరికీ అయోధ్య రాముని తరపున శుభాకాంక్షలు తెలిపారు.

### కొల్చారం మండలంలో

**కొల్చారం, జనవరి22 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలు శ్రీరామ నామ స్మరణతో మారుమ్రోగాయి. సోమవారం అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మండల కేంద్రమైన కొల్చారంతో పాటు మండలంలోని రంగంపేట, సంగాయిపేట, పైతర, కిష్టాపూర్, తుక్కాపూర్, పోతంశెట్టిపల్లి గ్రామాల్తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ వచ్చింది. కొల్చారం గ్రామంలో శ్రీరాముని చిత్రపటాన్ని భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి శోభాయాత్రగా గ్రామంలోని పురవీధుల గుండా ఆటపాటలతో, భజనలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామ యువకులకు కాషాయ దుస్తువులు ధరించి కాషాయ జెండాలు చేతపట్టి ఊరేగింపుగా బొడ్రాయి వద్ద నూతనంగా గద్దెను నిర్మించి ధ్వజారోహణను అధిరోహించారు. అనంతరం కొల్చారం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నవితరణ ఏర్పాటు చేశారు. అలాగే రంగంపేట హనుమాన్ దేవాఆలయంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని ఆలయాల వద్ద అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక పూజలు పాల్గొని మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల వద్ద సాయంత్రం దీపాలను వెలిగించి భజనలు నిర్వహించారు. అలాగే అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటి వద్ద దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ సర్పంచి కరెంట్ ఉమా రాజాగౌడ్, ఎంపీటీసీ పాల్వంచ అరుణ కృష్ణాగౌడ్, వడ్ల ప్రభాకర్, జూలకంటి సంగమేశ్వర్, గంగసాని రాజిరెడ్డి, చిన్న రాములు, పాండ్ర వెంకటేశం, ముత్యం ప్రవీణ్, సార సుదర్శన్, భాస్కర్, కిరణ్, సంజీవులు, చెన్నయ్య, భూమేష్, యాదగిరి, కృష్ణ, అనిల్, శ్రీధర్, దుర్గాప్రసాద్, నాగయ్య, పోచయ్య, శివకుమార్, అంజయ్య, గొల్ల కృష్ణయ్య, సాకేత్, సంతోష్, అనంతరాజు, రాజేందర్, యాదగిరి, దుర్గయ్య, సాతెల్లి రాజు, రమేష్, వడ్ల శ్రీనివాస్, ఆర్. వీరయ్య, వడ్ల శివ, లక్ష్మీనారాయణ, కుమ్మరి నాగయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, భజన భక్తులు, సంఘమిత్ర యువజన సంఘ సభ్యులు, ఛత్రపతి శివాజీ యువజన సంఘ సభ్యులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

### వెల్దుర్తి మండలంలో..

**వెల్దుర్తి, జనవరి22 ప్రభాతవార్త:** దేశమంతా ఎదురుచూస్తున్న బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆయోధ్యలో జరిగిన ప్రత్యేక పూజల్లో భాగంగా వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలందరూ ఊరేగింపులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ప్రధాన వీధుల గుండా ఊరేగింపులు నిర్వహిస్తూ జై శ్రీరామ్ అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అయోధ్యలో ప్రతిష్టించిన బాలరామునికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అయోధ్యలో రాముని ప్రతిష్ట సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తులసీరాం, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ అశోక్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు శేఖర్‌గౌడ్, చందులతో పలువురు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 22, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా నియామకం అయిన గోదావరి అంజిరెడ్డి సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పటిష్టతకు తన వంతు సేవలు అందిస్తానన్నారు. రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకం వమ్ము కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీ నాయకుల, కార్యకర్తల సూచనలు తెలుసుకుంటూ పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పార్టీకి సేవలందిస్తామన్నారు. జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో బిజెపి ఎగిరేలా చేసి పార్టీ అధిష్టానానికి బహుమతిగా ఇచ్చేందుకు కార్యకర్తలతో కలసి సైనికుల్లా పనిచేస్తామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పులిమామిడి రాజు, విజయ్‌కుమార్, ఎం పవన్, కొండపురం జగన్, బుచ్చిరాములు, నాగరాజు పాల్గొన్నారు.



బిజెపి జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరిస్తున్న గోదావరి అంజిరెడ్డి

## మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

**గజ్వేల్ టౌన్, జనవరి 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లిలో గల ద్వారకా వెంచర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని ద్వారకా వెంచర్ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సి.సంతోష్, ద్వారక వెంచర్ సభ్యులు, నాయకులు, ఎఫ్ఎఫ్‌యు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని సన్మానిస్తున్న దృశ్యం

## మాసాయిపేట ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్, గ్రంథాలయ భవనం ప్రారంభం

**వెల్దుర్తి, జనవరి22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శాంత ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎన్‌ఫీల్డ్, అలీడ్ ఛారిటీస్ ఈటీఈ లండన్, సుగుణ రామ్మోహన్ ఎద్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు లండన్‌లో స్థిరపడిన మాసయిపేట గ్రామానికి చెందిన డాక్టర్ మాధవి, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డిలు దివంతగత అంతిరెడ్డిగారి కేశవరెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన సైన్స్ ల్యాబ్, గంథ్రాలయ భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి లక్షల ఖర్చుతో పాఠశాలో సైన్స్ ల్యాబ్, గ్రంథాలయ భవనం నిర్మించడమే కాకుండా పుస్తకాలు, ఫర్నీచర్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైన్స్ అధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో అన్ని వసతులతో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్, గ్రంథాలయాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం శాంత ఫౌండన్ లండన్ ప్రతినిధి విజయ్‌భాయి పటేల్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదవడానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంతిరెడ్డిగారి విఠల్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కేశవరెడ్డి ఫౌండన్ ఫౌండేషన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రామలక్ష్మీ, ప్రణీతరెడ్డి, సుబ్రమణ్యం, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రూపాలి, ప్రకాష్, తహశీల్దార్ జ్ఞానజ్యోతి, సర్పంచి మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంతాజ్‌అలీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సైన్స్ ల్యాబ్‌లోని పరికరాలను పరిశీలిస్తున్న దృశ్యం

## వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 22, ప్రభాతవార్త:** ఆడపిల్లల బంగారు భవితకు పునాది వేసి వారి హక్కులను స్వేచ్ఛాయుతంగా వినియోగించుకునేలా స్వతంత్ర్యాన్ని అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలను విద్యావంతులను చేయడంతో సమాజానికి మణిహారాలుగా మారుతారని గుర్తు చేశారు. మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించి వారి బంగారు భవితకు పునాది వేయాలన్నారు. కార్యక్రమలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిడబ్ల్యుఓ సంధ్యారాణి, డిపిఓ సురేష్‌మోహన్, డిఈఓ వెంకటేశ్వర్లు, డిసిపిఓ రత్నం, మహిళా సాధికారత కో-ఆర్డినేటర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టరును ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

## అహ్మదీపూర్‌లో శ్రీరామునికి ప్రత్యేక పూజలు

**గజ్వేల్, జనవరి 22 (ప్రభాతవార్త):** అయోధ్య రామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలోని రామాలయంలో ఆకుల రాజయ్య స్వరూప దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, యజ్ఞం, శ్రీరాముని కళ్యాణోత్సవ కార్యక్రమాలతో పాటు పల్లకిలో శ్రీరాముని విగ్రహ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వచ్చి శ్రీరామునికి మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి నందం, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆకుల భాస్కర్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్, మల్లికార్జున్, కనకరాజుగౌడ్, అశోక్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, కొండల్‌రెడ్డి, మల్లేశంగౌడ్, బాల్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## శ్రీరాముడి ప్రాణప్రతిష్టతో పండుగ వాతవరణం
### ఎమ్మెల్యే సంజీవరెడ్డి


రామమందిరంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 22 ప్రభాతవార్త:** ఆయోద్యలో రామ్‌లలా విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా నారాయణఖేడ్‌లోని రామాలయంలో ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువతో సన్మానించారు. నారాయణఖేడ్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని హన్మాన్ మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పుర వీధులగుండా ఆయా మందిరాల వరకు జై శ్రీరామ్ జై జై శ్రీరాం అంటూ నినాదాలతో మార్మోగాయి. నారాయణఖేడ్ పట్టణంలో రాజీవ్ చౌరస్తా వద్ద మహిళలు, పురుషులు భజన కార్యక్రమాలు, కోలాట తదితర కార్యక్రమాలు నిర్వహించి రామామందిరం వరకు భజన కీర్తనలతో ఆట పాటలతో బయలుదేరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దారం శంకర్‌సేట్, వివేకానంద, గుండేరావు, సంజీవ్‌పటేల్, జీవులనాయక్ మాజీ ఎంపీపీ, జ్నానేశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహరెడ్డి, కిషన్‌నాయక్, గోవింద్‌నాయక్ పాల్గొన్నారు.

## టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్


టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 22, ప్రభాతవార్త:** టిఎన్జీవోస్ సంఘం నూతన సంవత్సర 2024 టేబుల్ క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి వి రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి వెంకట్‌రెడ్డి, కోశధికారి జి శ్రీనివాస్, నిర్మల రాజ్ కుమారి, కసిని మమత, సుధామణి, భాస్కర్, షకీల్, కొండల్, శివరాజ్, యాదవరెడ్డి, సాయి తదితరులు పాలొత్గన్నారు.

## అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న బీరం మల్లేశం

**చౌటకూరు, జనవరి 22, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 16న కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహిస్తున్న సమ్మెను ప్రతి కార్మికుడు విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు గౌరవ అధ్యక్షుడు బీరం మల్లేశం తెలిపారు. సోమవారం శివంపేటలోని ఎబిఐఎన్‌బిఈవి సిబిఎల్ బీరు పరిశ్రమలో ఏర్పాటు చేసిన జనరల్‌బాడీ సమావేశానికి సిఐటియు గౌరవ అధ్యక్షులు బీరం మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మార్చి 22న యూనియన్ 25 వసంతాల (సిల్వర్ జుబ్లీ) వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఇతర యూనియన్ సంఘాలకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాగారెడ్డి, ప్రధానకార్యదర్శి ప్రసన్నరావు, ఆఫీస్‌బేరర్స్, కమిటిసభ్యులు పాల్గొన్నారు.

## ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు


రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 22 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ రామలయ మందిరంలో సోమవారం నారాయణఖేడ్ మాజీఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి, కుమార్తె శ్రేయరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పురాతన దేవాలయం శ్రీ రామచంద్ర భగవానుని దేవాలయానికి సందర్శించారు. ఈ పూజ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద, నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు నగేష్, బిఆర్ఎస్ జిల్లా జాగృతి అధ్యక్షులు అరుణ్‌రాజ్, శంకర్‌సేట్, అభిషేక్ శెట్కార్, ఎ.ఎం.సీ మాజీ చైర్మన్ తదితరులు ఉన్నారు.

**సీఎం సహాయ నిధి చెక్కు అందజేత...**

నారాయణఖేడ్ మండలపరిధిలోని సంజీవన్‌రావుపేటగ్రామానికి చెందిన ఎం.భుజ్జమ్మకు వైద్యం చేయించుకునేందుకు ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.20,000 మంజూరయ్యాయి. సోమవారం మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కాలనీ అభివృద్ధికి కృషి : జితేందర్‌గౌడ్

**రామాయంపేట, జనవరి 22, ప్రభాతవార్త :** పట్టణంలోని కేసీఆర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు.ఆదివారం చైర్మన్‌కు 15 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని కాలనీ వాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కాలనీలో పేదలకు ఇళ్లు ఇచ్చామన్నారు. డబుల్‌బెడ్‌రూంలో ఖాళీగా ఉన్న వాటిని స్వాధీనం చేసుకుని, పేదలను గుర్తించి ఇస్తామన్నారు. కాలనీలో తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, మట్టిరోడ్డు సౌకర్యాన్ని కల్పిస్తానన్నారు. కాలనీని అన్నిరంగాల్లో అభివృద్ది చేయడమే లక్ష్యమన్నారు. కేసీఆర్ కాలనీ సంఘం చైర్మెన్ కట్ట ప్రభాకర్, గౌరవాధ్యక్షురాలు బాలమణి, ఉపాధ్యక్షులు యాదగిరి, ఎండి ఇమ్రాన్ ఉన్నారు.

## ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్

**జహీరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులుగా న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూర్ గ్రామానికి చెందిన సురేందర్‌లను నియమిస్తూ సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు గుంజి శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు అందచేశారు. తమపై నమ్మకంతో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.


నియామకపత్రాలను అందుకుంటున్న ఐఎన్‌టయుసి జిల్లా బాధ్యులు


జహీరాబాద్‌లో శోభా యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం


హద్నూర్‌లో రామ్‌లల్లా ప్రాణప్రతిష్టను వీక్షిస్తున్న భక్తులు


సదాశివపేటలో పల్లకి సేవను నిర్వహిస్తున్న మహిళలు


మనూర్‌లో రామ ప్రాణప్రతిష్టను వీక్షిస్తున్న భక్తులు


చౌటకూరులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు


న్యాల్‌కల్‌లో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు


మునిపల్లిలో పూజలు చేస్తున్న పూర్వ విద్యార్థులు


టెక్మాల్‌లో శ్రీరాముని చిత్రపటంతో గ్రామస్తుల ర్యాలీ

# శ్రీరామ నామ స్మరణతో మార్మోగిన గ్రామాలు

**జహీరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**

సోమవారం జహీరాబాద్ పట్టణం శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది. అయోధ్యలో శ్రీరాములోరి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని హిందూ సంఘాల ఆధ్వర్యంలో భవాని మందిరం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర రామ మందిరం వరకు కొనసాగింది. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ జన్మభూమి ట్రస్ట్ బాధ్యులచే కరసేవకులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్(అప్పగారు), బిజెపి నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి గుండప్ప, కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నీల వెంకటేశం, జి. విజయ్‌కుమార్ వైద్యనాథ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, జనార్ధన్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన భక్తులు**

**న్యాల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో సోమవారం శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమాలను మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. న్యాల్‌కల్‌లో శ్రీరామలింగేశ్వర, హద్నూర్‌లో శ్రీఆంజనేయస్వామి ఆలయాలతో పాటు ఆయా గ్రామాల్లో ఆలయాలలో, ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన టివిల్లో ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. ప్రధాని నరేంద్ర మోది బ్రాహ్మణులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించ దాన్ని ప్రజలు ఆసక్తిగా భక్తి భావంతో తిలకించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ రామ నామాన్ని జపించ పునీతు లయ్యారు.

**రాములోరి పల్లకి సేవ ఊరేగింపు**

**సదాశివపేట, జనవరి 22, ప్రభాతవార్త:** సోమవారం పట్టణంతో పాటు మండలంలోని ఆయా ఆలయాలు శ్రీ రామ జయరామ జయ జయ రామ స్మరణలతో మార్మోగాయి. అయోధ్యలో రాముల వారి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని పట్టణంలోని శ్రీరామ కళామందిరం,మాణిక్ ప్రభు, ఈశ్వర, మార్కండేయ, కన్యకాపరమేశ్వరి, సాయి బాబా, శ్రీకృష్ణ, లింగేశ్వ, గడిమైసమ్మ, శ్రీశైల భ్రమరాంబ, హనుమాన్ ఆలయాల్లో ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామ కీర్తనలు ఆలపించారు. సంగమేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ భజన భక్త బృందం ఆధ్వర్యంలో మోహన్‌రావు, బిఎన్ శంకర్‌రావు నేతృత్వంలో రాముల వారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామనామాన్ని జపించారు. ఈ సందర్భంగా పట్టణంలో పల్లకి సేవ ఊరేగింపు కనుల విందుగా కొనసాగింది. ఆలయాలకు చేరుకున్న భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల శివకుమార్, బిఎన్ నారాయణరావు, మారేపల్లి చిన్న శివకుమార్, మునిగి మల్లేశం, సుధాకర్, పరమేష్, ప్రభు, రామ్‌రెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, రాచన్న స్వామి, నాగుస్వామి, సుబ్రహ్మణ్యం, లీలావతి మోహన్‌రావు, నాగశైలజ, జయంతి, ఆకుల మంజుల, శోభ, అన్నపూర్ణ, విజయ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో భక్తుల ఊరేగింపు-ప్రసారం వీక్షణ**

**మనూర్, జనవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు శ్రీసీతారాముల చిత్రపటాలను చేతపట్టుకుని గ్రామాల్లో శ్రీరామ నామాన్ని జపిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఆంజనేయస్వామి వారి ఆలయాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడిలో అయోధ్యలో ప్రాణ ప్రతిష్టాపన పూజలను ప్రత్యక్షంగా వీక్షించారు. యువత నృత్యాలు చేస్తూ రామ నామాన్ని జపిస్తూ ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మారుతిరెడ్డి, సాయిలు, ఆర్ సంగారెడ్డి, మహేష్ కుల్‌కర్ణి, శ్రీకాంత్‌రెడ్డి, నారాయణ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, నర్సిగొండ, మోహన్‌రెడ్డి, ఉత్సవ కమిటి బాధ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**చౌటకూరు మండలంలో భారీ ర్యాలీ...**

**చౌటకూరు, జనవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయాగ్రామాల్లో సోమవారం అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని భక్తులు శ్రీరామ నామాన్ని జపిస్తూ భారీగా ఊరేగింపు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా, శ్రీరామ సంకీర్తనలను ఆలపించారు. శ్రీకాశీ అన్నపూర్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్, కోర్పోల్, శివంపేట్, టార్జాన్‌పల్లి, పోచంపల్లి, బొమ్మరెడ్డి గూడెం తదితర గ్రామాల్లో శ్రీ రాములోరి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:** అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని న్యాల్‌కల్‌తోపాటు మండలంలోని హద్నూర్, మెటల్ కుంట, ముంగి, వడ్డి, గంగ్వార్, మిర్జాపూర్(బి), మిర్జాపూర్(ఎన్), ఇబ్రహింపూర్, బసంత్‌పూర్ తదితర గ్రామాల్లో సీతారాముల చిత్రపటాలను, కాషాయ జండాలను చేతబూని భజనలు చేస్తూ, శ్రీ రామ జయ రామ జయ జయ రామ శ్రీరామ మంత్రాన్ని స్మరిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. న్యాల్‌కల్‌లో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామలింగేశ్వర ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. హద్నూర్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసాను, శ్రీరామ జయ రామ జయ జయ రామును 108మార్లు స్మరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు.

**కాషాయ మయం అయిన మండలం**

**న్యాల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీరామలల్లా ప్రాణ ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాలు కాశాయ మయం అయ్యాయి. న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో హిందువుల ఇళ్ల గోడకు శ్రీరామ నామాన్ని, ఇళ్లపై కాషాయ జండాలు ఆవిష్కరించుకున్నారు. అలాగే ఆలయాలకు రంగులుఅద్ది కాషాయ జండాలు, శ్రీరాముడి జండాలతో అలంకరించుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో కాషాయ పతాకాల తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. ఆయా గ్రామాల్లో సోమవారం భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి కాశీయ జండాలను చేతపట్టుకుని రామ జపాన్ని ఆలపిస్తూ చేపట్టిన శోభాయాత్ర శోభాయమానంగా కొనసాగింది.

**ఆలయంలో పూజలు చేసిన పూర్వ విద్యార్థులు**

**మునిపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:** అయోధ్యలోన శ్రీరాములోరి ప్రాణప్రతిష్టాన మహోత్సవాన్ని పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో పూర్వ విద్యార్థులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1983-84 విద్యా సంవత్సరంలో 10లో కలిసి చదువుకున్న విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో (సతీ, పతి సమేతంగా) ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రామ కళామందిరానికి శ్రీరామ జయరామ జయ జయ రామ రామ మంత్రాన్ని స్మరిస్తూ ఊరేగింపుగా చేరుకుని రామ చంద్రుడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ శివయ్య, అనురాధ పృథ్వీరాజ, సుదా వీరేశం, సావిత్రి సంగమేశ్వర్, వెంకట్‌రావు, శ్రీశైలం శంకర్, రవి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో మండలంలో...**

**టేక్మాల్, జనవరి 22, ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం టేక్మాల్‌లో మండలంలో ఘనంగా శ్రీరాముని పూజలు జరుపుకున్నారు. గ్రామ గ్రామాల్లోన శ్రీరాముని చిత్రపటాలను భక్తిగీతాలను ఆలపిస్తూ ర్యాలీలు నిర్వహించారు. అయోధ్యలో విగ్రహాప్రతిష్ట మహోత్సవం పూరైన అనంతరం గ్రామాల్లో పంచిన అంక్షితలను దేవాలయంలో పూజలను నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మ్యాక్ సొసైటీ కాలనీలో పూజలు చేస్తున్న సింధూ ఆదర్శ్‌రెడ్డి

## ప్రాణప్రతిష్టలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 22, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లోని ఆలయాల్లో రామలోరి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలను పురస్కరించుకుని సోమవారం కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని మ్యాక సొసైటీ కాలనీలో భజన కార్యక్రమంలో ఆమె పాల్గొని భజనలు చేశారు. ఈఎస్ఐ రామాలయంలో శ్రీరాముడి పారాయణం, ఎంఐజి కాలనీలో ప్రజలతో కలిసి ప్రాణప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని కార్పొరేటర్ వీక్షించారు. అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు.

## కరసేవకులకు ఘనంగా సన్మానం


1992లో కరసేవకు వెళ్లిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

**మునిపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో 1992లో అయోధ్య రామ మందిర నిర్మాణానికి మునిపల్లి నుంచి వెళ్లిన కరసేవకులకు అయోధ్యలో శ్రీరాములోరి ప్రాణ ప్రతిష్టను పురష్కరించుకుని సోమవారం ఘనంగా సన్మానించారు. కరసేవకు వెళ్లిన సర్పంచ్ చాట్ల రామకృష్ణ, చాట్ల జగదీశ్వర్, అవుటి సంగప్ప, పిల్లోడి గొల్ల రాములు, వడ్ల కనకయ్యలను సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

## చింతకుంటలో జలహనుమాన్ విగ్రహ ప్రతిష్ట


జల హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతాండ్డి

**నర్సాపూర్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధి చింత కుంట గ్రామంలో జల హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అశోక్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు శేఖర్, బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, తొంటా వెంకటి, షేక్ హుస్సేన్, మహ్మద్ షరీఫ్, శ్రీకాంత్, జ్ఞానేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రామచంద్రాపురం, జనవరి 22, ప్రభాతవార్త:** అయోధ్యలో భవ్య రామ మందిరంలో శ్రీబలరాముడి ప్రాణ ప్రతిష్టను పురష్కరించుకుని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో కొలువున్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్‌లో ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాలను భక్తులతో కలిసి కార్పొరేటర్ వీక్షించారు. డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురం, వర్తక సంఘం, మల్లికార్జున నగర్, ఈఎస్ఐ రామాలయం, పటాన్‌చెరు శ్రీ రాంనగర్ కాలనీలో సీతారాముల ఆంజనేయస్వామి ఆలయాల్లో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## గ్రామాల్లో భారీ ఊరేగింపు


ఝరాసంగంలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న ప్రజలు

**ఝరాసంగం, జనవరి 22, ప్రభాతవార్త:** మండలంలో సోమవారం అయోధ్యలోని శ్రీబలరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురష్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఝరాసంగంలో హనుమాన్ ఆలయం నుంచి శ్రీ కేతకి ఆలయవ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీ రాముడిని స్మరిస్తూ నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడిలో ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ శశిధర్, గ్రామ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, మల్లికార్జున్ పాటిల్, హరికిషన్ జోషి, నాగన్న, కేదార్ సంగన్న, శేఖర్ స్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీ-యువకుడి మృతి

**అల్లాదుర్గం, జనవరి 22, ప్రభాతవార్త:** బైకు కారు ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామ శివారులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని ముస్లాపూర్ గిరిజన తండాకు చెందిన మూడవ విఠల్(30వ తేదీ సాయంత్రం బొడ్మట్‌పల్లి వైపు ద్విచక్ర వాహనం(ఏపి 23 ఏఎం 5035)పై వెళుతున్న క్రమంలో నారాయణఖేడ్ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న కారు(టీఎస్ 15 ఎఫ్ఈ 8952)లు ఢీకొంది. ఈ ప్రమాదంలో విఠల్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## జిల్లా అసోసియేట్ అధ్యక్షుడికి సన్మానం

**చిన్నశంకరంపేట, జనవరి 22,ప్రభాతవార్త:**

మండల పరిధి సూరారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ రెండు రోజుల క్రితం ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఆ సంఘం నాయకులు ఎన్నుకున్నారు. సోమవారం పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రమేష్ శివప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అక్బర్,ప్రవీణ్, స్వామిలు పాల్గొన్నారు.


శివ ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు

**అల్లాదుర్గం, జనవరి 22, ప్రభాతవార్త:** 161 జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం గడిపెద్దాపూర్ గ్రామ శివారులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని చిల్వెర గ్రామానికి చెందిన గాండ్ల విఠల్ ద్విచక్ర వాహనంపై జగిపేట వైపు వెళుతున్న క్రమంలో గడిపెద్దాపూర్ వద్ద ఎదురుగా వస్తున్న కారు డీకొందన్నారు. ప్రమాదంలో విఠల్‌కు తీవ్రంగా గాయాలు కాగా చికిత్స కోసం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మహిళ అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, జనవరి 22, ప్రభాతవార్త:** కూలీ పనికని వెళ్లిన రాథోడ్ గంసీబాయ్ అదృశ్యమన సంఘటన పట్టణంలోని ప్రగతినగర్ కాలనీలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి కథనం ప్రకారం... ప్రగతినగర్ కాలనీకి చెందిన రాథోడ్ గంసి బాయ్(36) కూలీ పని కోసం అడ్డమీదికి వెళ్లి రాత్రికి ఇంటికి తిరిగి రాలేదన్నారు. బంధువుల వద్ద రాథోడ్ గంసీ బాయ్ ఆచూకి కోసం గాలించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో రాథోడ్ గంసీబాయ్ భర్త రాథోడ్ దశరథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, రాథోడ్ గంజీబాయ్ ఆచూకి తెలిస్తే 08455-276333కి సమాచారం అందించాలని ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి సూచించారు.

## మేస్త్రి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, జనవరి 22, ప్రభాతవార్త:** పట్టణంలోని మార్క్స్ నగర్ కాలనీకి చెందిన రాథోడ్ హిరామన్(30) మేస్త్రీ పనికి వెళ్లి అదృశ్యమైన సంఘటనకు సంబంధించి పట్టణ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. రాథోడ్ హిరామన్ మేస్త్రీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. మేస్త్రీ పనికి వెళ్లిన రాథోడ్‌హిరామన్ రాత్రికి ఇంటికి చేరుకోకపోవడంతో రాథోడ్ హిరామన్ భార్య రాథోడ్ సంగీత బంధువుల వద్ద ఆచూకి కోసం గాలించినా ప్రయోజనం లేకపోవడంతో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

**నాగల్‌గిద్ద, జనవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి గ్రామంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో మోర్గి గ్రామ శివారులో జరిగిన ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయలయ్యాయి. అటుగా వెళుతున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కుమార్తె మహారెడ్డి శ్రేయరెడ్డి, సంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షురాలు అరుణ్‌రాజ్ శేరికార్‌లు సహాయ సహకారాలు అందించి క్షతగాత్రురానికి ఆసుపత్రికి తరలించడంతో చేయూత అందించారు.